విశాలాంధ్ర

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కు హరిస్తున్నారు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి : విద్యార్థి, యువజన సంఘాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జెన్-జీ ఉద్యమానికి మద్దతుగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లాడ్జిసెంటర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు వలి, కరీం, కృష్ణకాంత్, చైతన్య తదితరులు మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి ప్రజల పేర్లను తొలగించే అధికారం ఎన్నికల సంఘానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. లేక ఆటవిక పాలనలో ఉన్నామా అనే అనుమానం కలిగేలా ఎన్నికల ప్రక్రియ సాగుతోందని విమర్శించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో కోట్లాది మంది ఓటర్ల హక్కులకు విఘాతం కలుగుతోందని ఆరోపించారు. ముఖ్యంగా మైనారిటీలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలకు చెందిన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఈ ప్రక్రియ దారితీస్తోందని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు యశ్వంత్, సమీర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామిక హక్కు అని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని, వయోజన ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజాతంత్ర శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు బన్నీ, డేవిడ్, అరుణ్, అమర్‌నాథ్, రెహ్మాన్, దుర్గాప్రసాద్ నాయక్, కిరణ్ దాసరి, కుష్వంత్, రామయ్య, అఖిల్, గోపీ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ తెలిపారు. స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం సాహ్ని గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పేపర్ సామాగ్రి సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఖాజావలి, అదనపు కమిషనర్ ఒ.శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, తెనాలి మున్సిపల్ కమిషనర్ జి. రామ అప్పల నాయుడు, పొన్నూరు కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీగా కె.వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-మంగళగిరి : నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీగా కె.వెంకటేశ్వర్లు గురువారం మంగళగిరిలో బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి పట్టణ, గ్రామీణ, తాడేపల్లి పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ఎస్ఐలు డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, నేరాల నియంత్రణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తూ పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఇద్దరికి ఎల్ఓసీ చెక్కులు

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ చొరవతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ చెక్కులను ప్రాతూరు టీడీపీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ గురువారం బాధితులకు అందజేశారు. సంకూరు దేవదాసుకు రూ.3,09,366, తోడేటి వీరబాబుకు రూ.1,00,500 చెక్కులను అందించారు. వైద్య సాయం అందించిన మంత్రి లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. సంకూరు అశోక్, బిర్రా రాజు, సాల్మన్ రాజు, ప్రసన్న కుమార్, బాబు రావు, రాచర్ల బాలాజీ, సంకూరు శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల సేకరణ హర్షణీయం

- 9, 10 తేదీల్లో ఎస్పీ కార్యాలయంలో పెదకాకాని మండల బాధితుల బాండ్ల నమోదు
- అసోసియేషన్ నాయకులు కేతినేని అగస్టీన్, కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల సేకరణకు ప్రభుత్వం సిద్ధపడటం హర్షణీయమని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కేతినేని అగస్టీన్, కోట మాల్యాద్రి అన్నారు. 12 ఏళ్లుగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం సాగిస్తున్న పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఈ చర్యకు ముందుకొచ్చిందని పేర్కొన్నారు. పెదకాకాని మండలానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల నమోదు అక్టోబర్ 9, 10 తేదీల్లో గుంటూరులోని ఎస్పీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధితులు ఒరిజినల్ బాండ్‌తో పాటు కలర్‌జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, పాన్‌కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా మొదటి పేజీజిరాక్స్, ఖాతాకు అనుసంధానమైనఫోన్ నంబర్, తాజా ఫొటో తీసుకురావాలని సూచించారు. ఒరిజినల్ పత్రాలను కూడా చూపించాల్సి ఉంటుందని తెలిపారు. బాండ్లసేకరణ స్థలంపై సమాచారం కోసం ఎస్పీ, సీఐడీ కార్యాలయాలను సందర్శించి డీఎస్పీ బషీర్‌ను కలిసినట్లు వారు తెలిపారు. బాండ్ల నమోదు తేదీ, సమయం, స్థలాన్ని మీడియా ద్వారా వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలనే నిర్ణయంతీసుకున్న కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, మంత్రుల కమిటీకి ఉమ్మడి గుంటూరు జిల్లా బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బాండ్లు గతంలో కార్యాలయాల్లో లేదా హెడ్ ఆఫీసులో సమర్పించిన వారికి రసీదులు, స్టేట్‌మెంట్ల ఆధారంగా ఖాతా వివరాలు నమోదు చేసి న్యాయంచేయాలని కోరారు. బాండ్లు పోగొట్టుకున్న, వర్షాలకు తడిసి పాడైన, ఇళ్లు కాలిపోవడంతో దెబ్బతిన్న బాధితుల విషయంలోనూ కంపెనీ రికార్డుల ఆధారంగా విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో షేక్ కరిముల్లా, ధూపాటి వెంకటరత్నం, సొలస వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన ఓటర్లపై ఇంటింటి సర్వే : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తొలగించిన ఓటర్ల వివరాలను ఇంటింటి సర్వే ద్వారా మరోసారి పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సాయికాంత్ వర్మ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరును ఓటర్ల జాబితాలో నమోదు చేయుటకుమూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి, తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి తొలగించిన పేర్ల జాబితాలను తీసుకువెళ్లి ఆయా ఓటర్ల స్థితిని పునః ధ్రువీకరించాలని ఆదేశించారు. ఎవరి పేరైనా పొరపాటున తొలగించినట్లు గుర్తిస్తే, ఆ ఓటరుతో ఫారం-6 పూరించడానికి అవకాశం కల్పించాలని ఆదేశించారు. తగిన ధృవీకరణ పూర్తయిన తర్వాత, నిరంతర నవీకరణ ప్రక్రియ కింద వారి పేరును తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చాలని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజులపాటు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నమోదుకు జనవరి 1, ఏప్రిల్ 1, జులై, అక్టోబర్ అనే నాలుగు అర్హత తేదీలు అందు బాటులో ఉన్నాయన్నారు. రాబోయే సంవత్సరం జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి వార్షిక సంక్షిప్త సవరణను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2026 అక్టోబరు 16వ తేదీన ప్రచురించే ఓటర్ల జాబితాలో పేర్లు పరిశీలించుకొని వారి తదుపరి అర్హత తేదీ నాటికి అర్హత పొందే ఏ వ్యక్తి అయినా సరే నిరంతర నవీకరణ ప్రక్రియలో భాగంగా తమ పేరు నమోదు కోసం ఫారం-6 ను సమర్పించవచ్చని వివరించారు.

11న 'ప్రోస్టేట్ గ్రంధి వ్యాధుల ఉచిత వైద్య శిబిరం'

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : సర్వీస్ హెల్ప్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతి నెల రెండో ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా ఈ నెల 11వ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు స్థానిక బ్రాడీపేటలోని ఎస్.హెచ్.ఓ. హాల్ నందు 'ప్రోస్టేట్ గ్రంధి వ్యాధుల ఉచిత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ' నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్, వి.వి.నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రోస్టేట్ గ్రంధి వ్యాధుల, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ డి.వి.మాధవరావు పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు ప్రోస్టేట్ గ్రంధి వాపు-నిర్ధారణ చికిత్స, (బిపి.హెచ్) ప్రోస్టేట్ క్యాన్సర్ తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందని, ప్రజా ప్రయోజనార్థం అక్టోబర్ 9వ తేదీ నుండి 31వ తేదీ వరకు అతి తక్కువ ఖర్చుతో అల్ట్రాసౌండ్ స్కానింగ్ , పిఎస్‌ఏ, ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రొఫైల్ పరీక్షలను అందిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు వెల్లడించారు.

విశాలాంధ్ర విలేఖరికి సీపీఐ నేతల పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి: ఇటీవల అనారోగ్యానికి గురై చిన్నకాకాని ఎన్నారై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశాలాంధ్ర దుగ్గిరాల విలేఖరి కె.ప్రకాష్‌ను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తిస్థాయిలో విశ్రాంతి తీసుకోవా లని సూచించారు. అనంతరం వైద్యులను కలిసి కె.ప్రకాష్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.

సాంబశివరావును పరామర్శించిన ముప్పాళ్ళ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : సీపీఐ సీనియర్ నాయకులు, గుంటూరు జిల్లా సీపీఐ కార్యాలయ పూర్వ కార్యదర్శి వెలువోలు సాంబశివరావు అనారోగ్యంతో హైదరా బాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం సాయంత్రం ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. గురువారం వార్డుకు తరలించడంతో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, భానుమతి దంపతులు, డాక్టర్ రజని, గుంటూరు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తదిత రులు ఆసుపత్రికి వెళ్లి సాంబశివరావును పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. శనివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేయనున్నట్లు వెల్లడించారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

విశాలాంధ్ర-మంగళగిరి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ఉదయం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ప్రజలు, కార్యకర్తలను కలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలో గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమ, విద్యా సహాయకులకు ప్రమోషన్ ఛానల్ కల్పించడంతో పాటు విద్యా శాఖలో పదోన్నతి అవకాశాలు కల్పించాలని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గిరిజన బంజారా తండాల్లోని గుడి పూజారులకు నెలకు రూ.15 వేల గౌరవ వేతనం మంజూరు చేయడంతో పాటు బంజారా దేవాలయాలకు ధూప, దీప, నైవేద్య పథకాన్ని వర్తింపజేయాలని బంజారా ధర్మ రక్షా సమితి ప్రతినిధులు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు గౌరవ వేతనం పెంచాలని రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలం చీకటిపల్లె గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు శ్మశాన వాటికకు బీటీ రోడ్డు నిర్మించాలని సి.విజయ కుమార్ కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు ఏపీ ఎన్జీజీఓ సంఘం మద్దతు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు పాల్గొని తమ సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల్ని యుద్ధ ప్రాతిపదికన పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారి న్యాయబద్ధమైన సమ్మెను గుర్తించి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కార్యదర్శి జీవి కోటేశ్వరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు పద్మజ, జిల్లా మహిళా చైర్ పర్సన్ తజున్నీషా, గుంటూరు మహిళా ఉపాధ్యక్షురాలు సునీత, సిటీ చైర్ పర్సన్ అరుణ, నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా 10న నిరసనలు

- జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి నళినీకాంత్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలు, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఈనెల 10న దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి కె.నీలకాంత్, ప్రజాపోరు నాయకులు రవికుమార్, చిన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎన్.వి. కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు గురువారం గుంటూరులోని మల్లయ్య లింగం భవన్‌లో జిల్లా వామపక్ష పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి, నలనికాంత్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలకు పాల్ప డుతోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా చేపట్ట నున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు జిల్లాలోనూ విస్తృతంగా కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు గుంటూరు లాడ్జి సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వామపక్ష నాయ కులు, అభ్యుదయవాదులు, మేధావులు, విద్యార్థి, యువజన సంఘాల నాయ కులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడేందుకు ఎన్నికల కమిషన్ పారదర్శకంగా వ్యవహరించాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను నిర్వర్తించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపీలపై పోలీసుల అమానుష దాడి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుత మార్గంలో నిరసన తెలియజేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, 'ఇండియా' కూటమికి చెందిన వందలాది మంది పార్లమెంట్ సభ్యులపై కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పోలీసులు జరిపిన అమానుష లాఠీఛార్జ్, నెట్టివేతలు, అక్రమ అరెస్టులను ఖండిస్తు జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు యన్నం సుధీర్ బాబు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా మార్చ్ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులపై ఈ రకమైన దౌర్జన్యానికి దిగడం నరేంద్ర మోదీ ప్రభుత్వ అప్రజాస్వామ్య, కక్షసాధింపు ధోరణికి పరాకాష్ట అని అన్నారు. పార్లమెంట్ సభ్యులని కూడా చూడకుండా మహిళా ఎంపీలను కిందకు తోసేసి, చొక్కాలు పట్టుకుని ఈడ్చుకెళ్లడం దేశ చరిత్రలోనే అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఖలీల్, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, వణుకూరి శ్రీనివాస రెడ్డి, గద్దం పాల్, సందీప్, జాన్ బాబు, లీగల్ సెల్ కృష్ణ, కిరణ్, హద్దు, రామకృష్ణ, మోషే తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించటమే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరువైద్యం: రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించటమే మా లక్ష్యమని ఆరియా క్యాన్సర్ సెంటర్ హెడ్, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బైరపనేని స్రవంతి అన్నారు. లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన ఆరియా క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం గుంటూరులోని లలితా పీవీఎస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నెలవారీ ఉచిత క్యాన్సర్ స్క్రీనిం గ్ శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ పి.వి.రాఘ వశర్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ ఆశయ సాధనలో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగింది. ఆరియా క్యాన్సర్ సెంటర్ హెడ్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బైరపనేని స్రవంతి మాట్లాడుతూ అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా పాటిస్తున్న నేపథ్యంలో రొమ్ము ఆరోగ్యంపై ఈ ఉచిత శిబిరంలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రస్తుతం భారతదేశం లో మహిళల్లో అత్యధికంగా కనిపిస్తున్న క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ అని, ఐసీఎంఆర్ జాతీయ క్యాన్సర్ రిజిస్ట్రీ కార్యక్రమం అంచనాల ప్రకారం 2024లో దేశంలో సుమారు 2.27 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబోకాన్ గణాంకాల ప్రకారం 2022లో దాదాపు 98 వేల మరణాలు నమోదయినట్లు చెప్పారు. రొమ్ము క్యాన్సర్ మరణాల్లో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని, ఏటా 5 శాతానికి పైగా ఇటువంటి కేసులు పెరుగుతున్నాయని ఇటీవలి ఐసీఎంఆర్ అధ్యయనం వెల్లడించిందని పేర్కొన్నారు. యువతుల్లో కూడా ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోందని, పాశ్చాత్య దేశాల మహిళలతో పోలిస్తే భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ దాదాపు పదేళ్లు ముందుగానే వస్తోందని, రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో 15 నుంచి 25 శాతం మంది 40 ఏళ్ల లోపు వారేనని దేశంలోని పలు ఆసుపత్రుల అధ్యయ నాలు చెబుతున్నట్లు ఆమె వెల్లడించారు. 30 నుంచి 69 ఏళ్ల వయసున్న మహిళల్లో కేవలం 1.6 శాతం మంది మాత్రమే ఇప్పటి వరకు స్క్రీనింగ్ చేయించుకున్నారని, ఏదైనా జబ్బు బయటపడుతుందేమోనన్న భయంతో చాలా మంది మహిళలు పరీక్షలు చేయించుకోవడానికి వెనుకాడుతున్నారన్నారు. లేని క్యాన్సర్‌ను ఏ స్కాన్ కూడా గుర్తించదని అన్నారు. రేడియాలజిస్ట్ డాక్టర్ హనుమాన్ ఇమేజింగ్ పరీక్షలు చేశారు. శిబిరంలో రక్త పరీక్షలు, మామోగ్రఫీ, పాప్ స్మియర్, పెల్విక్ అల్ట్రాసౌండ్, ఆంకాలజిస్ట్ కన్సల్టేషన్ ఉచితంగా అందించారు. ఈ బృందంలో సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అయ్యప్ప, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కావ్య పామిడి ఉన్నారు.

వీణా అవార్డ్స్-2026 పరిషత్ నాటక-నాటికల పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : కళలకాణాచి- తెనాలి, వి.జి.కె. అండ్ వి.వి.ఎల్. ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వాహణ లో జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటక, నాటిక పోటీలు, వీణా అవార్డ్స్-2026 ప్రదాన కార్య క్ర మాలు కొత్తపేట లోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు అయిదురోజులపాటు జరప తలపెట్టినట్టు ప్రముఖ సినీ మాటల రచయిత, కళలకాణాచి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సాయి మాధవ్ బుర్రా తెలిపారు. గురువారం సాయంత్రం కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 70 ఎంట్రీలు వచ్చాయని, ఎటువంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా స్రూటినీ చేసినట్టు ఆయన తెలిపారు. కళలకాణాచి ప్రారంభించిప్పటి నుండి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ పద్య నాటక, సాంఘిక నాటక, నాటిక పోటీలు నిర్వహిస్తూ ప్రథమ బహుమతిగా బంగారు వీణ, ద్వితీయ బహుమతిగా రజత వీణ, తృతీయ బహుమతిగా కాంస్య వీణతో పాటు నగదు బహుమతులను, వ్యక్తిగత విభాగంలోనూ నగదు పారి తోషికం అందిస్తున్నామన్నారు. విలేకర్ల సమావేశంలో చెరుకుమల్లి సింగారావు, గరికపాటి సుబ్బారావు, అయినాల మల్లేశ్వరరావు, కొండమూది రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి భవాని, షేక్ అబ్దుల్ హకీం జాని, కనపర్తి మధుకర్, గోళ్ళ సుబ్రహ్మణ్యం, వెలగా సుభాస్ చంద్రబోస్, అలపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన (సర్టిఫికేట్స్ పోయినవి)
నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, గోరంట్ల కాపురస్తులు బండ్ల నరసింహారావు, S/o. కృష్ణ మూర్తి గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది, నా క్లయింటు ఇటీవల అనగా ది.19-09-2026న గోరంట్లలో జిరాక్స్ తీసుకొని తన నివాసానికి వెళ్తుండగా తన యొక్క 10th Class, Intermediate and Degree Certificates Originals మరియు వాటి జిరాక్స్ కలిగి ఉన్న బ్యాగ్ మార్గమధ్యంలో పోగొట్టుకున్నారు. అది ఎంత వెతికినా నా క్లయింటుకి దొరకలేదు. సదరు ఒరిజినల్ సర్టిఫికేట్స్ కలిగిన బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు ఫోన్ చేసి అందజేయవలసినదిగా విన్నపము.
దివ్వి శ్రీనివాస రావు, అడ్వకేట్, గుంటూరు, సెల్ : 9440758646

Indian Bank — పొన్నూరు బ్రాంచి
రింగ్ రోడ్, వార్డు నెం.16, పొన్నూరు మునిసిపాలిటీ, పొన్నూరు-522124. గుంటూరు జిల్లా. ఫోన్ : 08643-242036, ఇ-మెయిల్ : ponnur@indianbank.co.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See provison to rule 8(6) / 9(1)]" ("Retain whichever is applicable)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1) ... [illegible] ... డిమాండ్ నోటీసు తేది 23-12-2025 రూ.3,82,084/- ... [illegible]

ఆస్తి ఐడి ఎన్‌కంబరెన్స్	ఏమీ లేవు
రిజర్వు ధర	రూ.4,93,000/-
ధరావత్తు సొమ్ము	రూ.49,400/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 11-11-2026 ఉ.10.00 గంటల నుండి సా.04.00 గంటల వరకు
ఆస్తి ఐడి. నెం	IDIB7472769546

... PSB Alliance ... https://baanknet.com ... support.baanknet@psballiance.com ... 8291220220 ...
ప్రదేశం : పొన్నూరు, తేది : 07-10-2026 — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచి, గుంటూరు జిల్లా.

Indian Bank — పొన్నూరు బ్రాంచి
రింగ్ రోడ్, వార్డు నెం.16, పొన్నూరు మునిసిపాలిటీ, పొన్నూరు-522124. గుంటూరు జిల్లా. ఫోన్ : 08643-242036, ఇ-మెయిల్ : ponnur@indianbank.co.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See provison to rule 8(6) / 9(1)]" ("Retain whichever is applicable)
... [illegible] ... డిమాండ్ నోటీసు తేది 08-06-2026 రూ.3,80,306/- ... [illegible]

ఆస్తి ఐడి ఎన్‌కంబరెన్స్	ఏమీ లేవు
రిజర్వు ధర	రూ.4,93,000/-
ధరావత్తు సొమ్ము	రూ.49,400/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 11-11-2026 ఉ.10.00 గంటల నుండి సా.04.00 గంటల వరకు
ఆస్తి ఐడి. నెం	IDIB7728948051

... PSB Alliance ... https://baanknet.com ... support.baanknet@psballiance.com ... 8291220220 ...
ప్రదేశం : పొన్నూరు, తేది : 07-10-2026 — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచి, గుంటూరు జిల్లా.

Indian Bank — పొన్నూరు బ్రాంచి
రింగ్ రోడ్, వార్డు నెం.16, పొన్నూరు మునిసిపాలిటీ, పొన్నూరు-522124. గుంటూరు జిల్లా. ఫోన్ : 08643-242036, ఇ-మెయిల్ : ponnur@indianbank.co.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See provison to rule 8(6) / 9(1)]" ("Retain whichever is applicable)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, ... [illegible] ... డిమాండ్ నోటీసు తేది 15-06-2026 రూ.3,70,478/- ... [illegible]

ఆస్తి ఐడి ఎన్‌కంబరెన్స్	ఏమీ లేవు
రిజర్వు ధర	రూ.4,93,000/-
ధరావత్తు సొమ్ము	రూ.49,400/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 11-11-2026 ఉ.10.00 గంటల నుండి సా.04.00 గంటల వరకు
ఆస్తి ఐడి. నెం	IDIB7208536172

... PSB Alliance ... https://baanknet.com ... support.baanknet@psballiance.com ... 8291220220 ...
ప్రదేశం : పొన్నూరు, తేది : 07-10-2026 — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచి, గుంటూరు జిల్లా.